229) మాళవి/దేశి

ప॥ ఇతడు రామునిబంటు యితనికెవ్వ రెదురు। చతురత మెరసె నిచ్చట హనుమంతుడు॥

చ॥ ఆకాశమత్తుయు నిండి యవ్వలికి దోక చాచి।పైకొని పాతాళాన బాదాలు మోపి।
కైకొని దశదిక్కులు కరముల గబళించి। సాకారము చూపినా డిచ్చట హనుమంతుడు॥

చ॥ కొంచక సురలు రోమకూపముల విహరించ। ముంచి ధృవమండలము మొగమై యుండ।
యెంచగ లోకములెల్లా యెడనెడ సందులుగా। చంచుల మెరసినా డిచ్చట హనుమంతుడు॥